# తీన్మార్

teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 31 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 5 జూలై 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ఆసుపత్రి నుంచే సమస్యలపై నేతలతో కెసిఆర్ చర్చ

పరామర్శించేందుకు పార్టీ నేతలు రాగా వారితో చిట్ చాట్



02



### నేటి పంచాంగం వారం వర్జ్యం

స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం
తిథి: దశమి (సాయంత్రం 06:20 వరకు) ఆ తర్వాత ఏకాదశి
వారం: శనివారం
నక్షత్రం: స్వాతి (రాత్రి 08:05 వరకు) ఆ తర్వాత విశాఖ
సూర్యోదయం: ఉదయం 05:33
సూర్యాస్తమయం: సాయంత్రం 06:35

**ముఖ్యమైన సమయాలు:**
వర్జ్యం: రాత్రి 02:17 నుండి 04:03 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 05:34 నుండి 07:17 వరకు
అమృతకాలం: ఉదయం 10:20 నుండి 12:00 వరకు
రాహుకాలం: ఉదయం 09:00 నుండి 10:30 వరకు



### నేటి కోడి గుడ్ల ధరలు

కోడి గుడ్ల ధరలు (హెూల్ సేల్, రిటైల్)

**హైదరాబాద్:**
100 గుడ్ల ధర: రూ.490 -రూ. 530 (సుమారు)
ఒక గుడ్డు ధర: రూ.4.90 - రూ.5.30 (సుమారు)

**వరంగల్:**
100 గుడ్ల ధర: రూ.485 - రూ.525 (సుమారు)
ఒక గుడ్డు ధర: రూ.4.85 - రూ. 5.25 (సుమారు)



### నేటి బంగారం ధరలు (10 గ్రాములకు)

**హైదరాబాద్:**
22 క్యారెట్ల బంగారం (ఆభరణాల బంగారం):
రూ.90,600 - రూ. 91,000 (సుమారు)
24 క్యారెట్ల బంగారం (స్వచ్ఛమైన బంగారం)
రూ. 98,800 - రూ. 99,200 (సుమారు)

**వరంగల్:**
22 క్యారెట్ల బంగారం (ఆభరణాల బంగారం)
రూ. 90,550 - రూ. 90,950 (సుమారు)
24 క్యారెట్ల బంగారం (స్వచ్ఛమైన బంగారం)
రూ. 98,750 - రూ. 99,150 (సుమారు)




# తెలంగాణలో 13 పార్టీలకు ఎన్నికల సంఘం షాక్


## గుర్తింపు రద్దుకు నోటీసులు

**ఆరేళ్లుగా పోటీ చేయని పార్టీలపై ఈసీ కొరడా**

**జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు**

**తొలగించడానికి కారణాలపై వివరణ కోరిన ఈసీ**

రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితాల నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మీ పార్టీల పేరును రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూ తెలంగాణలోని 13 పొలిటికల్ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులు జారీ చేసింది.




## స్పా సెంటర్ల నిర్వహణపై కఠిన నిబంధనలు

**స్పా కేంద్రాల యజమానులతో పోలీసుల సమావేశం**

**భద్రత, ట్రాఫికింగ్ నివారణ, చట్టబద్ధ కార్యకలాపాలపై దృష్టి**

**చట్టాన్ని ఉల్లంఘించే స్పా కేంద్రాలపై కఠిన చర్యలు**





హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో స్పా సెంటర్లపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మదాపూర్ జోన్‌లోని స్పా కేంద్రాల యజమానులతో పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), లా అండ్ ఆర్డర్ విభాగం, స్పెషల్

మిగతా 2 లో

## యూఎస్ డెడ్ లైన్ ఆధారంగా డీల్ కుదుర్చుకోం

ట్రేడ్ డీల్స్‌పై స్పందించిన భారత్ వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



02

## రాష్ట్రంలో మెరుగైన మెడికల్ సేవలకు సర్కార్ యోచన

వైద్య ఆరోగ్య రంగ బలోపేతానికి ప్రభుత్వం నిర్ణయం

ఖాళీ పోస్టులను భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి మంజూరు

02



## జూలై 4-5లో అర్జెంటీనాను సందర్శించనున్న ప్రధాని

**57 సం. తర్వాత తొలి ద్వైపాక్షిక పర్యటన**

.. వివరాలు 2లో

## కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు

**విద్యార్థుల అరెస్టులపై ఆగ్రహం**

**కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై మండిపాటు**

**హామీల అమలుపై కేటీఆర్ నిలదీత**

**రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్వీట్**



హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సమాజిక న్యాయ సమరభేరి సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో నిరుద్యోగ జేఏసీ

మిగతా 2 లో

## రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే

**సీఎంతో సహా మంత్రులు, ముఖ్యులు హాజరు**

హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

మిగతా 2 లో





## బీజేపీలో క్రమశిక్షణను మీరితే చర్యలు తప్పవు

**ఎంత పెద్ద నాయకుడైన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాల్సిందే**

**బీజేపీ అసమ్మతి నేతలపై రాష్ట్ర అధ్యక్షుడు హాట్ కామెంట్స్**

హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీలోని అసమ్మతి నేతలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీలో ఎంత పెద్ద నాయకుడు అయినా పార్టీ

మిగతా 2 లో

## గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోం

20ఏళ్ల క్రితం ఇదే రోజున పదవులకు రాజీనామాలు చేశాం

తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ

పార్టీ నేత హరీశ్ రావు స్పష్టం

02



## పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దు



జనగణనతో పాటు కులగణన చేసేలా విజయం సాధించాం

పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి హితబోధ

02



## ఎంఏసీని ఏర్పాటు చేసిన శాసనసభ స్పీకర్

.. వివరాలు 2లో



## ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలకం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

ప్రపంచ మైనింగ్ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగం

.. వివరాలు 2లో

# తెలంగాణలో 13 పార్టీలకు ఎన్నికల సంఘం షాక్

తెలంగాణ బ్యూరో, జులై 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితాల నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మీ పార్టీల పేరును రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూ తెలంగాణలోని 13 పొలిటికల్ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఈ 13 పార్టీలకు నోటీసులు ఇవ్వాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు సంబంధింత పార్టీని జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించింది. జిల్లా అధికారుల నుంచి వచ్చే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.






**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు:**

1. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (పార్టీ కార్యాలయం ఉన్న జిల్లా హన్మకొండ)
2. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
3. జాగో పార్టీ (హైదరాబాద్)
4. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
5. తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
6. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
7. యువ పార్టీ (హైదరాబాద్)
8. బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-ఫూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
9. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ(రంగారెడ్డి)
11. జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
12. యువ తెలంగాణ పార్టీ(రంగారెడ్డి)
13. తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)

## జూలై 4-5లో అర్జెంటీనాను సందర్శించనున్న ప్రధాని



న్యూ ఢిల్లీ, జులై 04 (తీన్మార్ న్యూ): అధ్యక్షుడు జేవియర్ మిలే ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 4 మరియు 5 తేదీలలో అర్జెంటీనాలో పర్యటించనున్నారు. ప్రధానమంత్రి మోదీ 2018లో G20 శిఖరాగ్ర సమావేశానికి అర్జెంటీనాకు వెళ్లినప్పటికీ, గత 57 సంవత్సరాలలో ఒక భారత ప్రధానమంత్రి దక్షిణ అమెరికా దేశానికి చేసిన మొదటి ద్వైపాక్షిక పర్యటన ఇది, ఇది ఒక చారిత్రాత్మక సందర్భం. రెండు దేశాలు విస్తృత రంగాలలో విస్తరించి ఉన్న సమ్మిళిత మరియు బలమైన సంబంధాలను పంచుకుంటాయి మరియు దశాబ్దాలుగా మరింతగా బలపడ్డాయి. ఈ సంబంధాలు 2019లో వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి ఎదిగాయి మరియు 2024లో రెండు దేశాలు 75 సంవత్సరాల దౌత్య సంబంధాలను జరుపుకున్నాయి. యోగా, ఆయుర్వేదం మరియు భారతీయ తత్వశాస్త్రం బాగా ప్రాచుర్యం పొందడంతో రెండు దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధం కూడా బలంగా ఉంది. ఈ కార్యక్రమం ప్రకారం, ప్రధానమంత్రి మోదీ అర్జెంటీనా గౌరవనీయ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు జాతీయ హీరో జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తారు. ప్రధానమంత్రి మోదీకి ఉత్సవ స్వాగతం లభిస్తుందిబీ ఆయన ప్రతినిధి బృందంతో చర్చలు జరుపుతారు, ఆ తర్వాత అధ్యక్షుడు మిలే ఆయనకు భోజనం ఏర్పాటు చేస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు మరియు గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం మరియు పెట్టుబడి, మరియు ప్రజల నుండి ప్రజల సంబంధాలతో సహా అనేక కీలక రంగాలపై దృష్టి సారించి, కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించడానికి మరియు భాగస్వామ్యాన్ని పెంపొందించే మార్గాలను అన్వేషించడానికి ఇద్దరు నాయకులు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారతదేశం గతంలో అనుసరించిన మాదిరిగానే అర్జెంటీనా ప్రధాన ఆర్థిక సంస్కరణలను చేపడుతుండటం చాలా ముఖ్యమైన సమయంలో ప్రధానమంత్రి పర్యటన కూడా జరుగుతోంది. రక్షణ తయారీ, అంతరిక్షం మరియు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కొత్త రంగాలలో భారతదేశం సాధించిన పురోగతులు అర్జెంటీనాతో సహకరించడానికి అవకాశాలను అందిస్తున్నాయి. అదేవిధంగా, టెలిమెడిసిన్ మరియు డిజిటల్ హెల్త్‌కేర్‌లో భారతదేశ నైపుణ్యం కూడా అర్జెంటీనా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలను కూడా తెస్తుందని భావిస్తున్నారు.

## ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలకం

హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): ఖనిజాల ఉత్పత్తిలో కోల్ ఇండియా కీలక పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ప్రపంచ మైనింగ్ సదస్సులో కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆత్మ నిర్భర్‌కు కోల్ ఇండియా అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానికుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా కోల్ ఇండియా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అత్యాధునిక సాంకేతికత వినియోగించి ఖనిజాలు ఉత్పత్తి చేయబోతున్నామని అన్నారు. ఖనిజాల తవ్వకంలో కోల్ ఇండియా పారదర్శంగా వ్యవహరిస్తోందని తెలిపారు. 500 మినరల్ బ్లాక్స్‌లో లీజ్ రెన్యువల్ సులభతరం అవుతోందని చెప్పారు. లీజ్ రెన్యూవల్‌కు సింగిల్ విండో సిస్టం అందుబాటులోకి తచ్చిందని వెల్లడించారు. దీంతో అరుదైన ఖనిజాల ఉ త్పత్తిలోకి కూడా కోల్ ఇండియా అడుగుపెట్టిందని అన్నారు.

## రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే

మొదటి పేజీ తరువాయి

శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కాగా, దివంగత కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది. లక్డీకాపూల్‌లోని మెట్రో స్టేషన్ సమీపంలోని చౌరస్తాలో తొమ్మిది అడుగుల ఎత్తు, 450 కిలోల బరువుతో కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. ఇవాళ రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థికశాఖ మంత్రి హోదాలో రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టిన సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

## ఎంఏసీని ఏర్పాటు చేసిన శాసనసభ స్పీకర్

హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): 2025-2027 కాలానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీని (ఎంఏసీ) రాష్ట్ర శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ ఏర్పాటు చేశారు. ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ గా, పోలోజు పరిపూర్ణాచారిని కో చైర్మన్ గా నియమించారు. ఈ మేరకు 13 మంది సభ్యులతో కూడిన అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాసనసభ సంయుక్త కార్యదర్శి సీహెచ్. ఉపేందర్ రెడ్డి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో ఐతరాజు రంగరావు, బొడ్లపాటి పూర్ణచంద్రరావు, లక్కడి వెంకట్ రామ్ రెడ్డి, పోలంపల్లి ఆంజనేయులు, ఎం.పవన్ కుమార్, భీమనపల్లి అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సురేఖ అబ్బూరి, మహమ్మద్ నయీం వజాహత్, బసవ పున్నయ్య, ప్రమోద్ కుమార్ చతుర్వేది, సుంచ అశోక్, బి. హెచ్ ఎం.కే గాంధీలను ఈ కమిటీలో మెంబర్లుగా నామినేట్ చేయబడ్డారు.



## పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దు



హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): పార్టీ పదవులను ఎవరూ క్యాజువల్‌గా తీసుకోవద్దని పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి హితబోధ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి జనగణనతో పాటు కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను పీసీసీగా ఉన్న సమయంలో 45 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వ చేసుకున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, పార్టీ జిల్లా అధ్యక్షులలో చాలామందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయి. పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పదవులతోనే అందరికీ గుర్తింపు, గౌరవం దక్కుతుందని అన్నారు. రాజకీయాల్లో ఎదుగుదలకు పార్టీ పదవులు ఉపయోగపడుతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయని జోస్యం చెప్పారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని, నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని తెలిపారు. గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, కలిసికట్టుగా ఇవాళ్టి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమని, సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత కేవలం మల్లికార్జున్ ఖర్గేదేనని తెలిపారు. ఆయనను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలి పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు లభిస్తుందిని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు

మొదటి పేజీ తరువాయి



'చలో సెక్రటేరియట్' పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థులతో పార్టీ విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గౌరవనీయులైన మల్లికార్జున్ ఖర్గే గారు మీరు హైదరాబాద్‌లో 'సంవిధాన్'ను సంబరంగా జరుపుకుంటున్నారు. ఇదే సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ప్రభుత్వం విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేయించిందని వీడియోలను ట్యాగ్ చేశారు. ఈ చర్య కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రజాస్వామ్య హక్కుల పట్ల నిర్లక్ష్యానికి స్పష్టమైన రుజువు అని ఎద్దేవా చేశారు. పోలీసులు క్యాంపస్‌లో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు? విద్యార్థులను లాక్కెళ్లడానికి వారికి అధికారం ఎవరిచ్చారని మండిపడ్డారు. నిరసన వ్యక్తం చేసే ప్రాథమిక హక్కును 'సంవిధాన్' నుంచి తొలగించారా? అని సెటైర్లు వేశారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ లాంటిందని అన్నారు. ఒకవేళ విశ్వవిద్యాలయంలో నిరసనలు జరగకపోతే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఉండేది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన వాగ్దానాలను ప్రశ్నించకూడదా రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోం



హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ అని ఆ పార్టీ నేత హరీష్ రావు పేర్కొన్నారు. 2005లో పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని హరీష్ రావు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ ప్రాంతానికి నీటి హక్కులను కాలరాస్తాయని ఆరోపిస్తూ, కేసీఆర్ ఆదేశాల మేరకు రాజీనామాలు చేశామని అన్నారు. ఈ సంఘటన తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా తమ పార్టీ సహించదని పేర్కొన్నారు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడతామని, తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటామని, కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు తోడ్పాటు అందిస్తున్నారని ఆరోపిస్తూ ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతామని, ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తామని హెచ్చరించారు.

## బీజేపీలో క్రమశిక్షణను మీరితే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి



సిద్ధాంతానికి, క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలను, క్రమశిక్షణను మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదని, ఎవరు పార్టీ నుంచి వెళ్లిపోయినా పెద్ద నష్టమేం లేదని తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు బల్‌రాజ్ మదోక్ కూడా పార్టీ నియమాలను మీరితే సస్పెండ్ చేశారనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అయితే ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గురించే రామచందర్ రావు పరోక్షంగా ఈ వ్యాఖ్యలు అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## అట్టహాసంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

### అడవి బిడ్డల కోసం అల్లూరి పోరాటం వీరోచితం

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య సంగ్రామంలో అడవి బిడ్డల కోసం అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం వీరోచితమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో కేంద్ర ప్రభుత్వం తరఫున అల్లూరి జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు చాలా పోరాటాలు చేశారని తెలిపారు. ఎలాంటి ఆయుధాలు లేకుండా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బ్రిటీష్ వారితో భీకరంగా పోరాడారని కొనియాడారు. అడవి బిడ్డల కోసం ఆయన చేసిన వీరోచిత పోరాటం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారతదేశం ఎన్నటికీ మర్చిపోదని అన్నారు. అల్లూరి సీతారామరాజు శౌర్యం, వీరత్వం బ్రిటీష్ సామ్రాజ్యాన్ని భయపడేలా చేసిందని పేర్కొన్నారు. గెరిల్లా వార్ ఫేర్‌తో తెల్లవారిని గడగడలాడించారని, ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న తెల్లవారికి సరైన బుద్ధి చెప్పారని కీర్తించారు. అల్లూరి సీతారామరాజు పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాతంగా తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. బానిసత్వంతో కాదు అత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని అన్నారు. ప్రజల కోసం అన్నీ త్యాగం చేసి, పోరాటం చేసి గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. ఆదివాసీలను పట్టి పీడిస్తున్న నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అసలు నక్సలిజమే లేని భారతదేశాన్ని నిర్మిస్తామని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## స్పా సెంటర్ల నిర్వహణపై కఠిన నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) అధికారులు కలిసి ఈ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల భద్రత, ట్రాఫికింగ్ నివారణ, చట్టబద్ధ కార్యకలాపాలపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే స్పా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే స్పా సెంటర్ల నిర్వాహకులకు పోలీసులు పలు నిబంధనలు సూచించారు. అందులో భాగంగా స్పా కేంద్రాల్లో లైంగిక కార్యకలాపాలు నిర్వహించినా తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 లోపు స్పా నిర్వహించుకునేలా అధికారుల సూచనలు చేశారు. నివాస ప్రాంతాల్లో స్పా సెంటర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. స్పా ఉద్యోగులకు ఫిజియోథెరపీ, అక్యుప్రెషర్ లాంటి వాటిపై అర్హత ఉండాలన్నారు. ఉద్యోగుల వివరాల రిజిస్టర్, పనిచేసే ఉద్యోగుల వయస్సు కనీసం 18 ఏళ్లు ఉండాలి. కస్టమర్ల పేర్లు, అడ్రస్ పొందుపరిచే రిజిస్టర్ సైతం ఉండాలి. పని సమయాల్లో ప్రవేశ ద్వారం ఓపెన్‌గానే ఉండాలి. లైసెన్స్ నెంబర్, సెంటర్ పేరు, ఫీజుల వివరాలు స్పష్టంగా చూపించాలి. ప్రవేశద్వారం వద్ద సీసీటీవీ, రిసెప్షన్, కామన్ ఏరియా వంటి సౌకర్యాలు ఉండాలని అధికారులు స్పా యజమానులకు కీలక సూచనలు చేశారు.

## యూఎస్ డెడ్ లైన్ ఆధారంగం డీల్ కుదుర్చుకోం

న్యూ ఢిల్లీ, జులై 04 (తీన్మార్ న్యూస్): ట్రేడ్ డీల్స్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచాన్ని భయపెట్టాలని చూస్తున్నారు. జులై 9 డెడ్ లైన్ అంతలోపు మాతో వాణిజ్య ఒప్పందం చేసుకోండి. లేదంటే యూఎస్ విధించే టారిఫ్ లు భారీగా ఉంటాయని రోజూ హెచ్చరిస్తూనే ఉన్నారు. వియత్నాం లాంటి కొన్ని దేశాలు ఇప్పటికే ట్రంప్ తో డీల్స్ కుదుర్చుకున్నాయి. అయితే ట్రంప్ టార్గెట్ ఇండియా, చైనా లాంటి పెద్ద దేశాలు. ఇండియా తమ దేశంపై అధిక టారిఫ్ లు వేస్తోందని మేము అంతకు మించి వేస్తామని ట్రంప్ హెచ్చరిస్తూ వస్తున్నారు. డెడ్ లైన్ లోపు ఒప్పందం చేసుకోకుంటే భారీగా నష్టపోతారని హెచ్చరిస్తున్నారు. దీనిపై ఇండియా స్పందించింది. యూఎస్ డెడ్ లైన్ ఆధారంగం డీల్ కుదుర్చుకోమని అన్నారు వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్. శుక్రవారం టారిఫ్ గడువుపై మాట్లాడిన ఆయన దేశ ప్రయోజనాల ఆధారంగా డీల్స్ ఉంటాయని డెడ్ లైన్స్ ఆధారంగా కాదని చెప్పారు. అంతర్జాతీయ ఒప్పందాల విషయంలో భారత్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇండియాపై అధిక టారిఫ్ వేస్తామని చెప్పి యూఎస్ గూడ్స్ పై తక్కువ టారిఫ్ వేయించేలా ఒత్తిడి చేస్తూ వస్తున్నారు ట్రంప్. యూఎస్ కు సంబంధించిన ఎలక్ట్రానిక్ గూడ్స్, అగ్రికల్చర్ గూడ్స్ (వ్యవసాయ ఉత్పత్తులు) తక్కువ పన్ను ధరలకే భారత్ కు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వివిధ దేశాలతో ట్రేడ్ చర్చలు కొనసాగుతున్నాయి. యూరోపియన్ యూనియన్, ఒమన్, న్యూజీలాండ్, పెరూ, చిలీ, యూఎస్ తదితర దేశాలతో చర్చలు నడుస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. రెండు దేశాలకు లాభం చేకూర్చే సందర్భంలో ఫ్రీ ట్రేడ్ బెటర్ అని అన్నారు. డెడ్ లైన్ ఆధారంగా ఇండియా ఎప్పటికీ డీల్స్ కుదుర్చుకోదని దేశ ప్రయోజనాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## రాష్ట్రంలో మెరుగైన మెడికల్ సేవలకు సర్కార్ యోచన

తెలంగాణ బ్యూరో, జులై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్య విధాన పరిషత్ పరిధిలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ అనుమతి మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ సేవలు మెరుగుపరచడం, ప్రభుత్వం నడిపే ఆసుపత్రుల్లో సిబ్బంది కొరతను తీర్చడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ ఆమోదంతో వైద్య విధాన పరిషత్‌లో మొత్తం 2,363 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 944 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో, 87 పోస్టులను మినిమం టైమ్ స్కేల్ విధానంలో, మరో 1,332 పోస్టులను ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. త్వరలోనే ఈ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది.

## ఆసుపత్రి నుంచే సమస్యలపై నేతలతో కెసిఆర్ చర్చ

హైదరాబాద్, జులై 04 (తీన్మార్ న్యూస్): వైద్య పరీక్షల నిమిత్తం గురువారం సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ఆసుపత్రిలో నుంచే ప్రజా సమస్యలపై పార్టీ నేతలతో చర్చించారు. తనను పరామర్శించేందుకు పలువురు పార్టీ నేతలు రాగా ఈ సందర్భంగా ఆసుపత్రిలోనే వారితో కేసీఆర్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై వారితో చర్చించారు. వ్యవసాయం, సాగునీరు, రైతులకు యూరియా కొరత, ప్రజా సమస్యలతో రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారి నుంచి కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా రైతులకు ఎరువుల కొరత, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి వంటి అంశాలను పార్టీ నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. ఈ చర్చలో కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఉన్నారు.



# మాజీ సర్పంచ్ ని పరామర్శించిన చల్లా



గీసుగొండ, జూలై 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా గీసుగొండ మండలం కొమ్మాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ వీరాటి రవీందర్ రెడ్డి కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందున్న వారిని శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# కాంగ్రెస్ పార్టీ సమ్మేళనంలో పాల్గొన్న మండల అధ్యక్షులు



గోరుకొత్తపల్లి, జులై 04, (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. శుక్రవారం హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో గోరుకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొత్తపల్లి కె గ్రామ కమిటీ అధ్యక్షుడు జవ్వాజి వీరస్వామి, గాంధీనగర్ అధ్యక్షులు బైకానీ కుమార్, రామగుండలపల్లి అధ్యక్షులు ముడతనపల్లి రాజు, నిజాంపల్లి అధ్యక్షులు శ్రీరామ్ రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ అర్హత పోటీలలో 30 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత

## విద్యార్థులను కళాత్మక రంగాలలో ప్రోత్సహించాలి




ములుగు, జూలై 04 (తీన్మార్ న్యూస్): విద్యార్థులను చదువుతో పాటు కళా మరియు కళాత్మక (ఆర్ట్స్) రంగాలలో ప్రోత్సహించాలని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలల కాళేశ్వరం జోనల్ -1 అధికారిని అరుణ కుమారి మరియు ములుగు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదా బాయి అన్నారు, జనవరి నెలలో కాళేశ్వరం జోనల్ లోవర్ డ్రాయింగ్ (ఆర్ట్స్) అర్హత పోటీలలో ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. శుక్రవారం పాఠశాల సందర్శన కోసం వచ్చిన కాళేశ్వరం జోనల్ అధికారిని అరుణ కుమారి, ప్రిన్సిపాల్ నర్మదా బాయితో కలిసి విద్యార్థినులకు పతకాలతో పాటు డ్రాయింగ్ మెమోలు అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించాలని, అందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకరించి, ప్రోత్సహించాలని అన్నారు, విద్యార్థినులతో పాటు డ్రాయింగ్ (ఆర్ట్స్) ఉపాధ్యాయురాలు డి. స్వప్నను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

## భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





వెంకటాపురం, జూలై 04 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు. శుక్రవారం వెంకటాపురం మండలం రాచపల్లి గ్రామంలో, మల్లాపురం హ్యాబిటేషన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా.. ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చుని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్సైట్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శుక్రవారం వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ రూమ్ పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూగూర్ రెవిన్యూ గ్రామం లో డ్రోన్ సర్వే పై ఏ డి సర్వే డిపార్ట్మెంట్, సర్వేయర్లు మరియు ఏజెన్సీ లు నిర్వహించిన సర్వే తీరును అధికారులు కలెక్టర్ కు వివరించారు. సర్వే మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సుల దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆరా తీశారు.

దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ దేవరాజు, తహసిల్దార్ వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులు సృష్టించిన నిరసన కార్యక్రమం చేసి తీరుతాం

## బడే నాగజ్యోతి నియోజకవర్గ ఇంచార్జి



ములుగు, జూలై 04 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్న గొంతుకల అణచివేతలపై పత్రిక విలేకరులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టి తీరుతామని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు నియోజకవర్గంలో ఇప్పటికీ ముగ్గురు బలిదానం అయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరింపులకు గురి చేసినందుకు గాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ చుక్క రమేష్ కుటుంబానికి అండగా ఏటునాగారం నుండి వస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం తప్పు చేయని మంత్రి ధనసరి అనసూయకు భయమెందుకు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమలకు నిరసనగా ఈనెల 7న చేపట్టబోయే కార్యక్రమానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా గంట వ్యవధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం ప్రజాసామ్యాన్ని కూని చేయడమేననిఅని అన్నారు. మంత్రి సీతక్క భయంతోనే అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి సిటీ యాక్ట్ అమలు చేపించడం, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్క, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాస్వామ్య బద్దంగా ములుగు జిల్లా ప్రజల స్వేచ్ఛ కోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టుతాం, కాంగ్రెస్ నాయకుల అవినీతి పైన వార్తలు రాసిన పత్రికా విలేకరుల మీద భౌతికంగా దాడులు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక దందాలు అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, ప్రశ్నించిన వారి పైన దాడులు ములుగు నియోజకవర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నవి. అనర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పైరవీకారులకు బ్రోకర్లకు, పర్సంటేజీలు ఇచ్చిన ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం సీతక్క మార్క రాజకీయం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా వారియర్స్ ను, జర్నలిస్టులను వేధిస్తూ కేసులు పెడుతూ,భౌతిక దాడులు చేస్తూ భయపెడుతున్న పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ నెల 7న ప్రజా నిరసన కార్యక్రమం ములుగు జిల్లాలో చేసి తీరుతామని అన్నారు. సమ్మక్క సారలమ్మ ఉద్యమించినగడ్డ, తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర ముఖ్యమంత్రిని తరిమికొట్టింది గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలారా.. గిరిజన దొరసాని గడిని బద్దలు కొట్టుకొని స్వచ్ఛందంగా ప్రజలు రోడ్డుమీద వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టాలని బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఆత్మ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆమె కోరారు.

# అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు దిష్టిబొమ్మ దగ్ధం

## హ్యూమనీటిస్ డిపార్ట్మెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు కొనసాగిన శవయాత్ర

## పాలక మండలి సభ్యుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## నిరసన వ్యక్తం చేసిన కేయు విద్యార్థి సంఘాలు




హనుమకొండ కేయు, జూలై 05 (తీన్మార్ న్యూస్): గత నెల జూన్ 17వ తారీఖున కాకతీయ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొరకు ఆమోదించిన పాలక మండలి సభ్యుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హ్యూమనిటీస్ డిపార్ట్మెంట్ నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు యూనివర్సిటీ పాలకమండలి సభ్యుల శవయాత్రను చేపట్టిన అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, గతంలో కబ్జాలకు గురైన భూములను తిరిగి స్వాధీన పరుచుకునే విషయంపై దృష్టి పెట్టని పాలకమండలి సభ్యులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి యూనివర్సిటీ భూములను అప్పనంగా అప్పచెప్పే విషయంలో ఎందుకు ఇంత ఆత్రుతగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. వెంటనే పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రానున్న రోజులలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కోకన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద శ్రీకాంత్, స్టాలిన్, ఉపాధ్యక్షులు కళ్యాణ్, పిడియస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఎస్ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ కమ్మరపల్లి శివ, ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, డి ఎస్ యు యూనివర్సిటీ కన్వీనర్ అన్నమయ్య, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్ విద్యార్థి సంఘ నాయకులు రాజు, నరేష్ సురేష్ శివ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలకు సిద్ధమైన గోరి కొత్తపల్లి

## జులై 06న గోరి కొత్తపల్లిలో మొహరం జాతర



గోరికొత్తపల్లి, జులై 04 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలంలోని జులై ఆరవ తేదీ నాడు (ఆదివారం) రోజున గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో మొహరం జాతరకు పూర్తి ఏర్పాటు చేయడం జరిగింది. మండల కేంద్రంలో జరిగే ఈ యొక్క మొహరం జాతరకు మండలంలోని ప్రజలతోపాటు ములుగు, రేగొండ, మల్లంపల్లి, పరకాల, శాయంపేట, ఆత్మకూర్ చిట్యాల గణపురం, మండలాల నుండి ఈ యొక్క జాతరకు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ యొక్క జాతర స్పెషల్ ఏమిటంటే గోరుకొత్తపల్లికి దగ్గర్లో ఉన్న జంషెడ్ జెగ్ పెట్ గ్రామంలో ఉన్నటువంటి పీరమ్మలు, గోరి కొత్త పెల్లి పిరమ్మలు ఒకచోట చేరుకునే సందర్భంలో ఈ యొక్క జాతర విశిష్టత తెలియజేస్తుంది. ఈ యొక్క జాతరలో మొహరంను పురస్కరించుకొని కొన్ని సంవత్సరాల నుండి పెద్దలు కుల మతాలకతీతంగా నిర్వహించడం ఈ యొక్క జాతర విశిష్టత. "పీరీల ప్రత్యేకత " మొహరం సందర్భంగా మటికిలు తీయడం ఆనవాయితీ. గ్రామాలలో ప్రజలకు ఈ మొహరం జాతర ప్రత్యేక రోజుగా గుర్తింపు ఉన్నది. మటికిలు అనగా కూడుక, బెల్లం, జట్టి, ఊదుతో పిరమ్మలను ఇళ్లల్లోకి స్వాగతిస్తారు. కుల మతాలకతీతం ఈ యొక్క మొహరం జాతర ప్రత్యేకత.



# పరిశోధక విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి



హనుమకొండ కేయు, జూలై 04 (తీన్మార్ న్యూస్): ఫెలో షిప్ రానీ పరిశోధక విద్యార్థులకు స్కాలర్షిప్ అందించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కేయూ విసి,కే. ప్రతాప్ రెడ్డి కి పరిశోధక విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో నాన్ ఫెలోషిప్ పరిశోధక విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేస్తున్నారని. తెలంగాణ రాష్ట్రంలో దాన్ని అమలు చేయాలని కోరారు. చాలామంది పరిశోధక విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేకపోవడం వలన పరిశోధన చేయడం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇతర రాష్ట్రాల్లో యూనివర్సిటీలో పరిశోధన చేస్తున్న విద్యార్థులకు ప్రతినెల 8 వేల రూపాయల అందిస్తున్నారని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశోధన చేస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫెలోషిప్ రాని వారికి స్కాలర్షిప్లు అందజేస్తామని హామీ ఇచ్చిందని, దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో గతంలో పరీక్ష పేపర్ ను స్కూటీని చేసే అవకాశం పరిశోధక విద్యార్థులకు ఇచ్చారని, ప్రస్తుతం దాన్ని తొలగించారని స్కూటీని చేసే అవకాశం పరిశోధన ఇవ్వాలని కోరారు, పరిశోధక విద్యార్థులపై ఫీజుల భారం మోపద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు డి. తిరుపతి, కేతపాక ప్రసాద్, ఆర్.నరేష్, కందికొండ తిరుపతి, రాజేందర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ అక్రమ అరెస్ట్

## అరెస్టు చేయడం అప్రజాస్వామికం

## బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్



హనుమకొండ, జూలై 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల ఛలో సెక్రెటరేట్ పిలుపులో భాగంగా ఆ కార్యమానికి వెళ్లకుండా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ ను హన్మకొండ స్టేషన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కలకోట్ల సుమన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగుల తరుపున పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు, అదేవిధంగా భవిష్యత్తు లో నిరుద్యోగుల తరుపున ఎన్నో పోరాటాలు చేస్తామని అన్నారు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరు నాగారం, జూలై 04 (తీన్మార్ న్యూస్): మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువల్టీ, పి.ఎన్. సి., డెంగు వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగా అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పటల్ సూపరిండెంట్ సురేష్ కు తెలిపారు. అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి కారిడార్లో లీకవుతున్న నీటి తీరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్థంతి, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిఎం. నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగులో రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు తీసుకోవాల్సిన చర్యలు, రైతులకు ప్రోత్సాహంపై ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఆయిల్ పామ్ పంట సాగు గురించిన వివరాలను ఉద్యాన శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను రైతులకు అధికారులు తెలియజేస్తూ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగయ్యే విధంగా కృషి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ పాం పంట సాగును వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ప్రోత్సహించాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న ఆయిల్ పాం స్కీం ఈ సంవత్సరంతో ముగుస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెరికల్చర్ లో ప్రగతి సాధించాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులతో ఈ సీజన్లో పంటల సాగు, పంటల నమోదు, రైతు బీమా, పీఎం కిసాన్ గురించి కలెక్టర్ సమీక్షించారు. సమావేశం అనంతరం ఉద్యాన శాఖకు సంబంధించిన బుక్ లెట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, సెరికల్చర్ అధికారులు సంజీవరావు, వెంకన్న, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





హనుమకొండ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): పాఠశాల విద్యార్థుల నమోదును ఆన్లైన్లో ముఖ గుర్తింపు వ్యవస్థ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం- ఎఫ్ఆర్ఎస్)ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని తరగతులను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చారా అని ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనం గురించి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఎంఈఓ మనోజ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిబి నివారణ చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, వైద్యాధికారులతో జిల్లాలో క్షయ వ్యాధి, (టిబి) నివారణకు జిల్లాలో తీసుకుంటున్నటువంటి కార్యక్రమాలపై టిబి ముక్త్ భారత్ అభియాన్, కార్యక్రమంపై అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని 2030 వరకు నివారించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఇంటెన్సిఫైడ్ టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205 మందిని స్క్రీనింగ్ చేసి పది రకాల టీవీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరము, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడటం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికి ఎక్స్రే, తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలు పంచాయతీ, విద్య, గ్రామీణ అభివృద్ధి, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, మెప్మా శాఖల సమన్వయంతో ముందుకెళ్లడం జరుగుతుంది. జిల్లాలో ఉన్నటువంటి 171 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా రెండు టీములుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుంది. లక్షణాలు ఉన్నటువంటి వారిని 102 వెహికిల్ సహకారంతో క్యాంపు నుంచి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్, గార్లకు తరలించి ఎక్స్రే పరీక్షల నిర్వహిస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స తీసుకున్నాన్ని రోజులు ప్రతి నెలకు 1000 రూపాయలు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ ద్వారా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. ఇట్టి డబ్బులుతో వారు పోషకాహార పదార్థాలను తీసుకోవాలన్నారు. చికిత్స తీసుకుంటున్నటువంటి క్షయ వ్యాధిగ్రస్తులకు దాతల సహకారంతో ఆరు నెలలకు గాను ఫుట్ బాస్కెట్స్ అందించడం జరుగుతుంది. జిల్లాలో ఎవరైనా దాతలు ఉంటే జిల్లా క్షయ విభాగాన్ని సంప్రదించి నిక్షేమిత్రగా పేరు నమోదు చేసుకుని క్షయ వ్యాధి గ్రస్తులకు ఫుట్ బాస్కెట్స్ సిద్ధం చేసుకోవాలని, జిల్లాలోని వృద్ధాశ్రమాలు తదితర ప్రదేశాలలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, టామ్ టామ్, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం ద్వారా జిల్లా యంత్రాంగం కలిసి పనిచేసే టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, (ఇంచార్జ్) వెల్ఫర్ అధికారిని శిరీష, జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోనీ ఎంపిడిఓలు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ ల్లో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.. ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ వివరాల నమోదు రిజిష్టర్, మందుల నిల్వ గది, కార్యాలయం గది, ల్యాబోరేటరీ గది, రికార్డు, ఇన్ పేషంట్ వార్డు ను తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది గర్భిణులు వస్తున్నారు, వైద్యులు, ఆశా కార్యకర్తలు గర్భిణుల గురించి పర్యవేక్షణ చేస్తున్నారా, పీహెచ్సీకి రెగ్యులర్ చెకప్ కి వస్తున్నారా అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఓపి ఎలా నమోదు, ఇ-ఔషదీ పోర్టల్ లో పీహెచ్సీకి కావాల్సిన మందుల ఎలా నమోదు చేస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇండెంట్ నమోదు ను ప్రత్యేకంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు వైద్య సేవలను అందుకునే విధంగా చూడాలని వైద్యులు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా వైద్యులు సిబ్బంది ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వహ్ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహెూన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్యహ్ని కొనియాడారు.హ్ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులహ్భివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యార మల్లయ్య, గోవింద రాజుకుమార్ కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్ ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి. క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు

## కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమరయ్య

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహెూన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించాలి

**ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం**

**ఇంకుడు గుంత ఆవశ్యకతను తెలియజేయండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): నీటిని వృధాగా పోనివ్వకుండా ప్రతీ నీటి బొట్టు ను కాపాడుకుంటే భవిష్యత్తులో తాగు, సాగు కొరత ఉండదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జడ్పీ CEO, ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు

జిల్లా మెడికల్ హెల్త్, ఆఫీసర్,డి ఆర్ డి ఓ మునిసిపల్ కమీషనర్లు, డిపిఓ, మండల స్పెషల్ అధికారులు, జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి, జి ఎమ్ ఇండస్ట్రీస్,పీడీ మెప్మా, డి. ఎచ్ ఎస్ ఓ,డి ఎమ్ సి ఎస్,డీసీఎస్ఓ, డిప్యూటీ సీఈఓ,డి ఎల్ పి ఓ, పంచాయతీరాజ్ విద్యుత్ వివిధ సంక్షేమ జిల్లా అధికారులు,ఎంపీడీఓ, ఎంఈఓ, CHC సూపరింటెండెంట్ లు, డాక్టర్స్,సీడీపీఓ,ఎంపీవో, డీపీఎం లతో మన జిల్లా మననీరులో భాగంగా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రగతి పైన శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలాల వారీగా జరిగిన ఇంకుడు గుంత నిర్మాణం ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామ, మండల జిల్లా కార్యాలయంలో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మాణం పూర్తి కావాలన్నారు. తాగు, సాగు నీరుకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే భూగర్భ జలాలను సంరక్షించుకోవడం తప్పనిసరి అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం ఉండే విధంగా చూడాలని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని,తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంత నిర్మాణ తీరు పైన వారికి అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రోజు సాధించిన ప్రగతిని సోక్ పిట్ ఫోటో లను గూగుల్ షీట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశిస్తూ సాధ్యమైనన్ని సోక్ పిట్ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో శ్రమదానం చేపడుతూ సోక్ పిట్ నిర్మాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల స్థలాలలో, ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉ ండకుండా సోకు పిట్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ హెడ్ ట్యాంక్ ల వద్ద తప్పనిసరిగా నిర్మాణాలు ఉండాలన్నారు. సోక్ పిట్ల ఆవశ్యకతను ప్లెక్సీల రూపంలో ప్రదర్శింప చేయాలన్నారు. వన మహోత్సవం పై గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. మొక్క లేని ఇల్లు ఉండరాదని తెలియజేశారు. మొక్కలను విరివిగా నాటించాలని తెలియజెప్పారు. ప్రతిరోజు పూర్తయిన సోకు పెట్ నిర్మాణాలను గూగుల్ షీట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

## కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల తనిఖీ చేసిన కలెక్టర్

**రైతులు అవసరం మేరకు యూరియా వాడాలి: కలెక్టర్**





వరంగల్ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): రైతులకు ఎరువులు, అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా సంగె%శీ% మండలం గవిచర్ల గ్రామంలో వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిలువలు, స్టాకు రిజిస్టర్లు, గోదాం, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఎరువులు విత్తనాలు అధిక ధరలు విక్రయిస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు అవసరం మేరకు యూరియా వాడాలని, అధిక నిల్వలు చేసుకోకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాకయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, పిఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినతులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఆర్టిఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణపై అధికారులతో సమీక్ష**



వరంగల్ జిల్లా, జూలై 04 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్ టి ఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతి, శాఖల వారిగా కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీ ఐ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టం అమలు, ఎదురయ్యే సవాళ్లు చట్టాన్ని సమర్ధవంతంగా ఉపయోగించడం వంటి అంశాలపై కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో సరైన రూపంలో అందించాలని అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత జవాబుదారీతనం పెంచడానికి ఆర్టీ ఐ చట్టం అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షిస్తూ ప్రతివారం స్వీకరించిన సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆ వారంలోనే ఖచ్చితంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే కార్యాచరణ ప్రణాళిక వెంటనే సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మాభిమానం మన ఆయుధం

**బ్రిటిష్ వారిని ఈ ఆయుధంతో**

**గడగడలాండించిన అల్లూరి**

**ఆయన జీవితం భావి తరలాకు**

**స్పూర్తి కావాలి**

**అల్లూరి జయంతి సభలో రక్షన**

**మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**హైదరాబాద్,జూలై 4 :** చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్య్రం కోసం ప్రాణాలు వదిలారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల్లోగుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడని అన్నారు. ఎలాంటి ఆయుధాలు లేని సమయంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిషర్లపై పోరాడిన వీరుడని అన్నారు. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించుదామని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు- చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్దామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజ్‌నాథ్ మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దుతున్నామని అని రాజ్‌నాథ్ అన్నారు. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుఢ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్ లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీ-వీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేం దుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానంగా దక్కాలి.. హనుమాన్ స్ఫూర్తిగా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో పాటు-ప్రపంచానికి మనం బలమేంటో చూపించామన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు షెకావత్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

**ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు**

**పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం**

**భారత్ బలగాల సమిష్టి విజయం ఇది**

**డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్**



**న్యూఢిల్లీ,జులై 4 :** ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేథస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.


# హిమాచల్‌లో వరదబీభత్సం

**భారీ వర్షాలకు 63మంది మృతి..పలవురు గల్లంతు**

**సిమ్లా,జూలై 4 :** హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో వేలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. నీరు, ఆహారం కొరత కూడా ఏర్పడింది.

# బిజెపి నేతశ్రీరాములు ఇంటిముందు రోహింగ్యాల రెక్కీ

**హైదరాబాద్,జూలై4 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఇంటి ముందు రోహింగ్యాలు రెక్కీ నిర్వహించారు. అందెల శ్రీరాములు ఇంటి ముందు అనుమానాస్పద తిరుగుతున్న ఆరుగురు వ్యక్తులను బిజెపి కార్యకర్తలు, నేతలు గుర్తించారు. వారు పెట్రోల్ బాటిల్, సుత్తి, కట్టర్, ఐరన్ రాడ్స్, బాక్స్ లో పెట్టు-కుని తిరుగుతున్నారు. గత కొన్ని రోజులుగా రోహింగ్యాలపై బిజెపి నేత అందెల శ్రీరాములు యాదవ్ ఉద్యమం చేస్తున్నారు. అందెల శ్రీరాములకు ప్రాణహాని ఉందని బిజెపి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి నేతలు పట్టు-కోవడానికి ప్రయత్నించగా వాహనం వదిలి పారిపోయారు. ఐదుగురు వ్యక్తులను గుర్తించి మీర్ పేట పోలీస్ స్టేషన్ కు బిజెపి నేతలు సమాచారం ఇచ్చారు. ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



# కలవరపెడుతున్న ఉద్యోగరంగం!

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్దతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తెల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ

సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు.

ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

# దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

**తొలి ప్రయత్నంగా మహిళా అధ్యక్షురాలు**

**ముందువరసలో నిర్మలా సీతారామన్,వానతీ శ్రీనివాసన్**





**న్యూఢిల్లీ :** సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెపి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలో నూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు ఎంపికయ్యారు.

వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేం దుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.

# విషం చిమ్ముతున్న దేశద్రోహులు

**సోషల్ మీడియా వేదికగా విద్రోహ ప్రచారం**

**అలాంటి వాటిని మూసేసేందకు కేంద్రం చర్యలు**



**న్యూఢిల్లీ :** ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందని తెలుస్తోంది. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

## నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ



**న్యూఢిల్లీ :** జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.



# చరిత్ర సృష్టించిన జెమీ స్మిత్

ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టుపై సెంచరీ సాధించిన ఇంగ్లండ్ వికెట్ కీపర్గా నిలిచాడు. ఐదు టెస్ట్ల అండర్సన్–సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్లో జెమీ స్మిత్ సెంచరీ సాధించాడు. వన్డే తరహా బ్యాటింగ్తో చెలరేగిన జెమీ స్మిత్.. మూడో రోజు ఆటలో లంచ్ సెషన్కు ముందు జడేజా ఓవర్లో రెండు బౌండరీలు బాది 80 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ శతకంతో జెమీ స్మిత్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత్పై టెస్ట్ సెంచరీ బాదిన ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్(103 నాటౌట్) చివరిసారిగా భారత్పై శతకం సాధించాడు. ఇప్పటి వరకు భారత్పై నలుగురు ఇంగ్లండ్ వికెట్ కీపర్లు మాత్రమే టెస్ట్ సెంచరీలు నమోదు చేశారు. 1952లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ వికెట్ కీపర్గా గాడ్ఫ్రె ఇవాన్స్(104) భారత్పై శతకం సాధించగా.. 1996లో లార్డ్స్లోనే జాక్ రస్సెల్(124) సెంచరీ సాధించాడు.ఇంగ్లండ్ తరపున టెస్ట్ల్లో అత్యంత వేగంగా సెంచరీ బాదిన నాలుగో బ్యాటర్గా జెమీస్మిత్ నిలిచాడు. ఈ క్రమంలో అతను హ్యారీ బ్రూక్ రికార్డ్ను సమం చేశాడు. ఈ జాబితాలో గిల్బర్ట్ జెస్సాప్ అగ్రస్థానంలో ఉన్నాడు. 1902లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో అతను 76 బంతుల్లో సెంచరీ సాధించాడు. 2002లో న్యూజిలాండ్పై జానీ బెయిర్ స్టో 77 బంతుల్లో, 2022లో పాకిస్థాన్పై హ్యారీ బ్రూక్ 80 బంతుల్లో సెంచరీ సాధించారు. 2015లో న్యూజిలాండ్పై బెన్ స్టోక్స్ 85 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు.77/3 ఓవర్నైట్ స్కోర్తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్లో జోరూట్(22), బెన్ స్టోక్స్(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. ఈ ఆరంభాన్ని భారత బౌలర్లు అందిపుచ్చుకోలేకపోయారు. ముఖ్యంగా ప్రసిధ్ కృష్ణ పేలవ బౌలింగ్తో టీమిండియాకు నష్టం చేశాడు. క్రీజులో సెట్ అయిన హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్.. దూకుడుగా బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్లను చెడుగుడు ఆడారు. దాంతో ఇంగ్లండ్ 249/5 స్కోర్తో లంచ్ బ్రేక్కు వెళ్లింది. తొలి సెషన్లో ఇంగ్లండ్ 27 ఓవర్లలో 172 పరుగులు చేసింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.

### టీమ్ఇండియాపై విషం చిమ్మిన మాజీ క్రికెటర్?!

ఎడ్జ్బాస్టన్ టెస్టులో భారత్ రెండో రోజూ ఆధిపత్యం ప్రదర్శించింది. బ్యాటింగ్?లో 587 పరుగుల భారీ స్కోర్ చేయడంతోపాటు, అదిరే బౌలింగ్?తో త్వరత్వరగా మూడు వికెట్లు నేలకూల్చింది. దీంతో ఇంగ్లాండ్ రెండో రోజు ముగిసేసరికి 77–3తో నిలిచింది. ఇలా తమపై భారత్ ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. మాజీ క్రికెటర్, కామెంటేటర్ డేవిడ్ లాయిడ్ అక్కసు వెళ్లగక్కాడు. రెండో రోజు ఆటలో టీమ్ఇండియా ఆటగాళ్లు తరచూ బ్రేక్?లు తీసుకోవడాన్ని డేవిడ్ తప్పుబట్టాడు. 'రెండో రోజు ఆట ప్రారంభమైన 15 నిమిషాలకే రవీంద్ర జడేజా బ్రేక్ తీసుకున్నాడు. డ్రింక్స్తోపాటు ట్యాబ్లెట్స్ వేసుకున్నాడు. ఇక 40 నిమిషాల తర్వాత మళ్లీ ఆటను ఆపాడు. అప్పుడు అంపైర్లు కూడా ఏం చేయలేక నిస్సహాయంగా నిలబడ్డారు. ఈ బ్రేక్స్ కారణంగానే కొన్ని ఓవర్ల ఆట కోల్పోయాం. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలి. బ్రేక్స తీసుకోవడంపై ఐసీసీ నిబంధనలు పెట్టాలి' ఒకవేళ క్రీజులో ఉన్న బ్యాటర్ గాయపడితే అతడి స్థానంలో ఇంకో బ్యాటర్ రావాలి. అలా ఆటకు బ్రేక్ పడకుండా కొనసాగేలా చూడాలి. అంతేకానీ మావాళ్లు (సహచరులు) ఇక్కడికి 85 యూరోలు (దాదాపు 10 వేలు) ఖర్చు పెట్టుకొని వచ్చింది మైదానంలో పెరిగిన గడ్డిని చూసేందుకు కాదు' అని డేవిడ్ పేర్కొన్నాడు. అంతేకాదు జడేజా బ్యాటింగ్ చేస్తుండగా 'డేంజర్ జోన్' వైపునకు వెళ్లడంపై కూడా డేవిడ్ మాట్లాడాడు. దీనికి తప్పుడు అర్థం జోడించాడు. 'జడేజా మార్నింగ్ చేసిన డ్రామా భలేగా అనిపించింది. టీమ్ఇండియాలో అతడు సీనియర్ క్రికెటర్. బ్యాటింగ్ అనంతరం జడేజా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. అతడు బ్యాటింగ్ చేసే సమయంలో బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ పిచ్పై బ్యాట్ను కొట్టాడు. తన పాదంతో రుద్దాడు కూడా. ఇది డ్రై పిచ్. మ్యాచ్లో రానురాను ఇది స్పిన్?కు అనుకూలించే ఛాన్స్ ఉంది. వెల్?డన్ రవి, నేనూ అలాగే చేసేవాడిని' అని డేవిడ్ వ్యాఖ్యానించాడు. కాగా, రెండో రోజు? ఓవర్నైట్ స్కోర్ 310/5 రెండో రోజు బ్యాటింగ్ చేసిన భారత్ 587 పరుగులకు ఆలౌటైంది.కెప్టెన్ శుభ్మన్ గిల్ డబుల్ సెంచరీతో అలరించాడు. 387 బంతుల్లో 269 పరుగులు చేశాడు. ఓవర్ నైట్ స్కోరు 41తో క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా 137 బంతుల్లో 89 పరుగులకే ఔట్? అయ్యాడు. సెంచరీ చేసే ఛాన్స్ను మిస్ చేసుకున్నాడు.ఇక గిల్, జడేజా ఆరో వికెట్కు 203 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జడ్డు ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ కూడా ఆకట్టుకున్నాడు. అతడు 103 బంతుల్లో 42 పరుగులతో రాణించాడు. గిల్– సుందర్ జోడీ ఏడో వికెట్కు 144 పరుగులు జోడించింది. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3, క్రిస్ వోక్స్ 2, జోష్ టంగ్ 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్?కు ప్రారంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన ఆకాశ్ దీప్ బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0)ను వరుస బంతుల్లో పెవిలియన్ పంపించాడు. ఆ తర్వాత వచ్చిన జాక్ క్రాలీ 19 పరుగులకే ఔట్? అయ్యాడు. క్రాలీని సిరాజ్ ఔట్ చేశాడు. ఈ క్రమంలో జో రూట్, హ్యారీ బ్రూక్ నిలకడగా ఆడి మరో వికెట్ పడకుండా చూసుకున్నారు. ప్రస్తుతం రూట్ 37 బంతుల్లో 18 పరుగులు, హ్యారీ బుక్ 53 బంతుల్లో 30 పరుగుల చేసి క్రీజులో ఉన్నారు.

# గిల్ దెబ్బకు దిగ్గజాల రికార్డులు గల్లంతు




భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్లో భారత్ అద్భుతంగా ఆడింది. టెస్ట్ రెండో రోజున కెప్టెన్ శుభ్మాన్ గిల్ డబుల్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. బర్మింగ్హామ్లోని ఎడ్జ్బాస్టన్లో గిల్ ఇప్పటివరకు తన టెస్ట్ కెరీర్లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన అతను 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్లో భారత్ 587 పరుగుల భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్లో, గిల్ తన పేరు మీద అనేక పెద్ద రికార్డులను క్రియేట్ చేశాడు. శుభ్మన్ గిల్ తన మొదటి రోజు స్కోరు 114 పరుగులకు మొదలు పెట్టి.. రవీంద్ర జడేజాతో కలిసి 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. తర్వాత వాషింగ్టన్ సుందర్తో కలిసి 144 పరుగులు జోడించాడు. ఆల్ రౌండర్ బ్యాట్స్మెన్ ఇద్దరూ కెప్టెన్ గిల్కు సపోర్టుగా నిలిచారు. రవీంద్ర జడేజా సెంచరీ మిస్ అయితే వాషింగ్టన్ తన అర్ధ సెంచరీని మిస్ చేసుకున్నాడు. జడేజా 89 పరుగులు చేయగా, సుందర్ 42 పరుగులు అందించాడు. ఈ రికార్డ్ బ్యాటింగ్ కారణంగా, గిల్ మొత్తం 12 రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు.

1. టెస్టుల్లో భారత కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు: 2019 లో పూణేలో దక్షిణాఫ్రికాపై 254 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ రికార్డ బ్రేక్ చేశాడు.

2. ఇంగ్లాండ్లో భారత బ్యాట్స్మన్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు: 1979లో ది ఓవల్లో సునీల్ గవాస్కర్ చేసిన 221 పరుగుల రికార్డును శుభ్మాన్ గిల్ రికార్డ్ బ్రేక్ చేశాడు.

3. విదేశీ గడ్డపై 250ం పరుగులు చేసిన మూడవ భారతీయ బ్యాట్స్మన్: వీరేంద్ర సెహ్వాగ్ (309, ముల్తాన్ , 254, లాహోర్) రాహుల్ ద్రవిడ్ (270, రావల్పిండి) తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ బ్యాట్స్మన్గా గిల్ నిలిచాడు.

4. విదేశాల్లో టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన రెండవ భారత కెప్టెన్: విరాట్ కోహ్లీ 2016లో నార్త్ సౌండ్లో వెస్టిండీస్పై 200 పరుగులు చేశాడు.

5. టెస్టులలో డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్: మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ (7 సార్లు) తర్వాత డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్గా గిల్ నిలిచాడు.

6. టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన రెండవ అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్: గిల్ 25ఏళ్ల 298 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. దీనికంటే ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 23ఏళ్లు 239 రోజుల వయసులో డబుల్ సెంచరీ చేశాడు.

7. ఇంగ్లాండ్లో టెస్ట్ల్లో 250ం పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్: ఇంగ్లాండ్లో టెస్ట్ మ్యాచ్లో ఇన్నింగ్స్లో 250 కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్గా గిల్ నిలిచాడు. ఈ ఘనతను ఆస్ట్రేలియాకు చెందిన బాబ్ సింప్సన్ (311 పరుగులు, 1964) దక్షిణాఫ్రికాకు చెందిన గ్రాహం స్మిత్ (277, 259 పరుగులు, 2003) చేశాడు.

8. ఇంగ్లాండ్పై వరుసగా మూడు టెస్టుల్లో సెంచరీలు సాధించిన నాల్గవ భారతీయుడు: మొహమ్మద్ అజారుద్దీన్, దిలీప్ వెంగ్సర్కార్, రాహుల్ ద్రవిడ్ (రెండుసార్లు) తర్వాత ఈ ఘనత సాధించిన నాల్గవ భారతీయ బ్యాట్స్మన్ గిల్.

9. ఇంగ్లాండ్పై వరుసగా టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్: విజయ్ హజారే , మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారత కెప్టెన్గా గిల్ నిలిచాడు.

10. కెప్టెన్గా మొదటి టెస్ట్లో సెంచరీ, రెండవ టెస్ట్లో డబుల్ సెంచరీ చేసిన రెండవ భారతీయుడు: తన కెప్టెన్సీ కెరీర్లోని మొదటి రెండు టెస్ట్లలో సెంచరీ, డబుల్ సెంచరీ సాధించిన సునీల్ గవాస్కర్ తర్వాత గిల్ ఈ ఘనతను సాధించాడు.

11. శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ 2011లో లార్డ్స్లో ఇంగ్లాండ్పై 193 పరుగులు చేశాడు. ఇది ఒక ఆసియా కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు.

12. శుభ్మాన్ గిల్ ఇప్పుడు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లలో టెస్ట్ క్రికెట్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాట్స్మన్గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు 2004లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై అజేయంగా 241 పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది.

# బౌలింగ్తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ఇషాన్ కిషన్

భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం ఇంగ్లాండ్లో కౌంటీ ఛాంపియన్షిప్లో నాటింగ్హామ్షైర్ తరపున దుమ్మురేపుతున్నాడు. కేవలం తన బ్యాటింగ్తోనే కాదు, అప్పుడప్పుడు బౌలింగ్తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇటీవల సోమర్సెట్తో జరిగిన మ్యాచ్లో ఇషాన్, భారత దిగ్గజ స్పిన్ బౌలర్ హర్భజన్ సింగ్, దివంగత ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్ బౌలింగ్ యాక్షన్లను అనుకరించి బౌలింగ్ చేశాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇషాన్ కిషన్ కౌంటీ ఛాంపియన్షిప్లో ఇప్పటివరకు రెండు మ్యాచ్లు ఆడాడు. ఈ రెండింటిలోనూ అద్భుతంగా ఆడాడు. యార్క్షైర్పై 87 పరుగులు చేసి మెరిసిన ఇషాన్ సోమర్సెట్తో జరిగిన మ్యాచ్లో 77 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్లో సెంచరీ తృటిలో మిస్ అయినా జట్టుకు కీలక పరుగులు అందించాడు. ఈ ప్రదర్శనలు టీమిండియాలో అతని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా వికెట్ కీపర్గా, బ్యాటర్గా పేరున్న ఇషాన్ కిషన్ బౌలింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇది 2014లో ఎంఎస్ ధోనీ న్యూజిలాండ్తో జరిగిన టెస్టులో కొద్దిసేపు వికెట్ కీపింగ్ నుండి తప్పుకొని బౌలింగ్ చేసిన సందర్భాన్ని గుర్తు చేసింది. సోమర్సెట్తో జరిగిన వర్షం అంతరాయం కలిగించిన డ్రా మ్యాచ్లో ఇషాన్ తనలోని మరో కోణాన్ని చూపించాడు. అనూహ్యంగా అతనికి బౌలింగ్ చేసే అవకాశం వచ్చింది. ఇషాన్ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. తన ఓవర్లో ఆఫ్–స్పిన్, లెగ్–స్పిన్ రెండింటినీ ప్రయత్నించాడు. చివరికి రౌండ్ ది వికెట్కు కూడా మారాడు. ఓవర్ను హర్భజన్ సింగ్ బౌలింగ్ యాక్షన్ను ఇమిటేట్ చేస్తూ ప్రారంభించాడు. ఆ తర్వాత లెగ్–స్పిన్నర్ వేసేటప్పుడు దివంగత క్రికెటర్ షేన్ వార్న్ యాక్షన్ను అనుకరించాడు. ఇందుకు క్లిప్ను అధికారిక కౌంటీ ఛాంపియన్షిప్ సోషల్ మీడియా హ్యాండిల్ షేర్ చేసింది. ఇషాన్ ఈ ఓవర్లో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి తన బౌలింగ్ టాలెంట్ కూడా చూపించాడు. ఇషాన్ కిషన్ చివరిసారిగా జూలై 2023లో వెస్టిండీస్ పర్యటనలో భారత్ తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. 2025 ఐపీఎల్ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన ఇషాన్ 14 మ్యాచ్లలో 354 పరుగులు సాధించాడు.





# కెప్టెన్సీ చేసే అవకాశం ఇప్పుడు లేదు

## భారత స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా




టెస్ట్ క్రికెట్లో భారత స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత జడేజా పేరు కెప్టెన్సీ, వైస్–కెప్టెన్సీ రేసులో పెద్దగా వినిపించలేదు. యువ బ్యాటర్ శుభ్మన్ గిల్కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు దక్కాయి. జడేజా కూడా తనకు టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు చెపట్టే అవకాశాలు లేవని అంగీకరించాడు.దాంతో సీనియర్ ఆటగాడిగా జట్టులో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్తో ఎడ్జ్బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్లో జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 137 బంతుల్లో 89 పరుగులు చేసి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. శుభ్మన్ గిల్తో కలిసి 6వ వికెట్కు 203 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దాంతో ఈ మ్యాచ్లో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 587 పరుగులు భారీ స్కోర్ చేసింది.రెండో రోజు ఆట అనంతరం జడేజా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా టీమిండియా కెప్టెన్సీ చేయాలనే కోరిక ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా.. 'ఆ అవకాశం ఇప్పుడు లేదు'అని జడేజా నవ్వుతూ బదులిచ్చాడు.కెప్టెన్ శుభ్మన్ గిల్ బ్యాటింగ్పై జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. శుభ్మన్ గిల్ ఆత్మవిశ్వాసం అద్భుతం. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతను అసలు కెప్టెన్గా కనిపించలేదు. అదనపు బాధ్యతలను సమర్థవంతంగా మోస్తున్నాడు. ఈ రోజు దురదృష్టవశాత్తు ఔటయ్యాడు తప్పా.. ఈ ఇన్నింగ్స్లో అతను ఔట్ అవుతాడని నాకు అనిపించలేదు. చాలా బాగా ఆడాడు. మేము బ్యాటింగ్ చేసేటప్పుడు భాగస్వామ్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేదానిపై చర్చించుకున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.గిల్తో కలిసి జడేజా 203 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. అయితే, జోష్ టంగ్ వేసిన షార్ట్–పిచ్ బంతిని పుల్ చేయబోయి జడేజా ఔటయ్యాడు. ఆ తర్వాత గిల్ (269) వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ 587 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్.. తమ బజ్బాల్ గేమ్ను పక్కన పెట్టి జిడ్డు బ్యాటింగ్తో అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ ఆడింది. బెన్ డకెట్ (0), ఆలీ పోప్ (0), జాక్ క్రాలీ (19) విఫలమవ్వగా.. హ్యారీ బ్రూక్(30 బ్యాటింగ్), జోరూట్(18 బ్యాటింగ్) ఆచితూచి ఆడి ఇంగ్లండ్ను ఆదుకున్నారు.మూడో రోజు ప్రణాళిక గురించి జడేజా మాట్లాడుతూ, "మేము ఎక్కువగా ఆలోచించడం లేదు. మూడో రోజు ఆటలో లంచ్ బ్రేక్ సమయానికి 2–3 వికెట్లు తీయాలి. అలా చేస్తే, మేము కచ్చితంగా ఆటలో ముందుంటాము. పెద్ద భాగస్వామ్యాలు నమోదైనా.. ఆటను తేలికగా తీసుకోము. ఈ రోజు ఉత్సాహంగా ఆడాము. అదే జోరును కొనసాగించే ప్రయత్నం చేస్తాం. అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.



## అక్కడ గెలిచిన మానుషి ఇక్కడ ఓటమి

ఇండియన్ ముద్దుగుమ్మలు అంతా కోరుకునే అందాల తార కిరీటంను హర్యానా రాష్ట్రంకు చెందిన మానుషి చిల్లర్ 2017లో దక్కించుకుంది. ఫెమినా మిస్ ఇండియా 2017 పోటీల్లో హర్యానా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన మానుషి చిల్లర్ అదే ఏడాది మిస్ ఇండియా వరల్డ్ 2017 టైటిల్‌ను గెలుచుకుంది. ఇండియాకు 17 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ కిరీటాన్ని అందించిన ముద్దుగుమ్మగా మానుషి చిల్లర్ నిలిచింది. ఈ అరుదైన గౌరవం, అందాల కిరీటం దక్కించుకున్న ఆరవ భారతీయురాలుగా మానుషి చరిత్రలో నిలిచింది. సాధారణంగా అందాల పోటీల్లో విజయం సాధించిన వారు ఎక్కువగా సినిమాల్లో అడుగు పెడుతూ ఉంటారు, చాలా మంది అదే విధంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టారు.

మానుషి సైతం బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అందాల కిరీటం వచ్చిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని మానుషి చిల్లర్ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వడం జరిగింది. 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ అనే పౌరాణిక సినిమాలో మానుషి నటించింది. తక్కువ సమయంలోనే మానుషికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. మానుషి హీరోయిన్‌గా మొదటి ప్రయత్నం విఫలం అయింది. మానుషి చిల్లర్ మొదటి సినిమా అట్టర్ ఫ్లాప్ కావడంతో మళ్లీ ఆఫర్లు వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ మానుషి చిల్లర్‌కి అదృష్టం కలిసి వచ్చింది. ఆ వెంటనే ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ అనే సినిమాలో నటించింది. ఆ సినిమా సైతం ఈమెకు ఆశించిన స్థాయిలో హిట్ తెచ్చి పెట్టలేదు.

## ఆ మూవీ నా కెరీర్లోనే స్పెషల్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ ప్రస్తుతం జన నాయగన్ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వెళ్లే ముందు చేయబోతున్న సినిమా కావడంతో జన నాయగన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో మంచి హిట్ అందుకుని ఆ తర్వాత రాజకీయాలపై ఫుల్ ఫోకస్ చేయాలని చూస్తున్నారు విజయ్. జన నాయగన్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నారు. గతంలో విజయ్ తో కలిసి పూజా బీస్ట్ సినిమాలో నటించగా ఇప్పుడు మరోసారి జన నాయగన్ లో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రముఖ నటి ప్రియమణి కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా జన నాయగన్ సినిమాలో భాగమవడంపై ప్రియమణి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. జన నాయగన్ సినిమాలో విజయ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పిన ప్రియమణి, ఈ సినిమా తన కెరీర్లో చాలా స్పెషల్ మూవీ అని, జన నాయగన్ లో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, ఈ సినిమా నటిగా తనలోని కొత్త యాంగిల్ ను చూపిస్తుందని ఆమె రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరగడంతో పాటూ ఆమె చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎంతో పవర్‌ఫుల్ కథతో మరిన్ని అద్భుతమైన పెర్ఫార్మెన్సులతో తెరకెక్కుతున్న జన నాయగన్ లో ప్రేమలు ఫేమ్ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ రోర్ పేరిట గ్లింప్స్ రిలీజవగా, ఆ వీడియోకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఈ సినిమా టాలీవుడ్ మూవీ భగవంత్ కేసరికి రీమేక్ అని వార్తలు వినిపిస్తున్నాయి.





## భారీ స్థాయిలో విడుదలకు వార్-2 సిద్ధం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ ముల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో  కలిసి నటిస్తున్నాడుర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బ్జడెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమా రిలీజ్ కు భారీ ఏర్పాట్లు చేస్తుంది యష్ రాజ్ ఫిల్మ్స్. ఇండియన్ సినిమా హిస్టరీలోనే జరగనటువంటి రీతిలో రిలీజ్ కు ఎ÷-లాన్ చేస్తున్నారట. వినిపిస్తున్న సమాచారం ప్రకారం వార్2 ను ఇండియా వైడ్ గా సుమారు 9,000 స్క్రీన్స్ లో రిలీజ్ చేసేలా ఎ÷-లాన్ చేస్తున్నారట. అదే జరిగితే ఇది ఓ హిస్టరీ అనే చెప్పాలి. ఇప్పటి వరకు అత్యధిక స్క్రీన్స్ లో రిలీజ్ అయిన ఇండియాన్ సినిమాల లిస్ట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన రోబో 2.క్ష మొత్తం 7,500 స్క్రీన్స్ పేరిట ఉంది. ఇప్పుడు దాన్ని బీట్ చేయబోతుంది వార్ 2. ఇటు తెలుగు స్టేట్స్ లోను వార్ 2 రిలీజ్ కు భారీ ఏర్పాట్లు జారుతున్నాయి. ఈ సినిమా రైట్స్ ను సితార నాగవంశీ రూ. 90 కోట్లకు కొనుగోలు చేసారు. ఇంతటి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న వార్ 2 ఎంతటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

## అనుష్క ఘాటీ మూవీ విడుదలకు సమస్యలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను నిర్మాతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనుష్క అభిమానులు 'ఘాటీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, సినిమా విడుదల ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి.

# నితిన్ తమ్ముడు కథలో బలహీనతలు

## కథాకథనంలో కానరాని సీక్వెన్స్



సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఏ చిత్రానికైనా కథాకథనం ముఖ్యం. చెప్పదల్చుకుంది సూటిగా చెప్పకుంటే ఎంత పెద్ద హీరో సినిమా అయినా జనం లేచిపోతారు. ఇప్పుడు దర్శకుడు కూడా కథనంలో పెద్దగా శ్రద్ధ పెట్టినట్లుగా లేదు. జై (నితిన్) విలువిద్యలో దేశం తరఫున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ)తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. తీరా అక్కడకు వెళ్లాక ఆమె తన కుటుంబంతో కలిసి అంబర గొడుగు అటవీ ప్రాంతంలో జరిగే అమ్మవారి జాతరకు వెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే ఆమె తన పేరును ఝాన్సీగా మార్చుకున్నట్టు తెలుసుకుంటాడు. దీంతో తన సోదరిని కలిసేందుకు జై కూడా అటవీ ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతాడు. మరోవైపు ఝాన్సీ, ఆమె కుటుంబాన్ని అజర్వాల్ (సౌరభ్ సచ్‌దేవా) ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీ, ఆమె కుటుంబం ఎలా బయట పడింది అనేది చిత్రకథ. అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. భోపాల్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో గతంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనల్ని గుర్తు చేస్తూ ఆసక్తికరంగానే  దర్శకుడు సినిమాని మొదలుపెట్టాడు. ముఖ్యంగా విలన్ పరిచయ సన్నివేశాలు సినిమాలో మరింతగా లీనం చేస్తాయి. ఆ తర్వాత అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు దూరమైన తీరు, కుటుంబ నేపథ్యంలోని ఆ సన్నివేశాలు భావోద్వేగాలపై అంచనాల్ని పెంచుతాయి. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది. అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. తొలి అరగంట తర్వాత సినిమా పూర్తిగా యాక్షన్ అడ్వెంచర్‌గా మలుపు తీసుకుంటుంది. ఝాన్సీకి, ఆమె కుటుంబానికీ రక్షణగా ఉంటూ, వాళ్లని అంబర గొడుగుని దాటించే బాధ్యత హీరోది. 'ఖైదీ' సినిమాని గుర్తుచేసే సందర్భం అది. అలాంటప్పుడు యాక్షన్ డిజైన్ థ్రిల్లింగ్‌గా ఉండాలి. హీరో చేసే సాహసాలు కట్టిపడేయాలి. కానీ, ఈ సినిమాలో అలాంటిదేమీ జరగదు. హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి. కథానాయకుడి పాత్రని మరింత బలహీనంగా మార్చేశాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell :  9966847463